quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 323 | ఆదివారం 18 ఆగస్టు 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## వైద్యుల భద్రతకు కమిటీ

### వెంటనే విధుల్లో చేరాలని కేంద్రం విజ్ఞప్తి

**న్యూఢిల్లీ,ఆగస్ట్17 :** కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి హత్యాచారానికి నిరసనగా దేశవ్యాప్త నిరసన చేపడుతున్న వైద్యులు తక్షణమే సమ్మె నిలిపివేయాలని కేంద్రం సూచించింది. వారి భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకటన చేసింది. దేశంలో సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేసింది.జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు నిరసనగా భారత వైద్య సంఘం (ఐఎంఏ) సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అత్యవసరం కాని వైద్య సేవలను 24 గంటల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ఆస్పత్రులలో ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో కమిటీ ఏర్పాటు చేస్తామని వైద్యులకు కేంద్రం హామీ ఇచ్చింది. వైద్యవృత్తిలో ఉన్నవారి భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు తెలియజేయాలని కోరింది.



కరీంనగర్‌లో ఆందోళన చేస్తున్న రైతులు

## అన్నదాతల ఆందోళన

### రుణమాఫీ కాలేదంటూ పలుచోట్ల ఆందోళనలు
### రోడ్డెక్కి నిరసనలకు దిగిన అన్నదాతలు
### సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలు దహనం
### బిఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందన్న మంత్రి

**హైదరాబాద్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** కాంగ్రెస్ సర్కార్ చేసిన రూ.2 లక్షల రుణమాఫీ తమకు కాలేదని రాష్ట్రవ్యాప్తంగా పలు గ్రామాల్లో రైతులు శనివారం నిరసనలు తెలిపారు. రుణమాఫీ జరగలేదని రోడ్లపై ముళ్ల కంచెలు వేసి నిరసనకు దిగారు. ఆదిలాబాద్ – జైనథ్ మండల కేంద్రంలో రుణమాఫీ జరగలేదని, రుణమాఫీపై స్పష్టమైన హామీ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. వారికి బీఆర్ఎస్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ మద్దతుగా నిలిచారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులపట్ల కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తున్నారని ఆయన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని అనిల్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ ధర్నాతో జాతీయ రహదారిపై వందల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కాగా.. రుణమాఫీ జరగలేదని ఖమ్మంలో కూడా నిరసనలు కొనసాగాయి. తమకు కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని పలువురు రైతులు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట నిరసనలకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో

మిగతా 2లో..

# సవాల్‌కు సై

## రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### ఏ గ్రామానికైనా వెళ్లి చర్చించడానికి నేను సిద్ధం
### రుణమాఫీపై తప్పుడు లెక్కలతో బురిడీ
### గ్రామాల్లో రైతులు తిరగబడుతున్నా చలనం లేదు
### పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి రాజీనామా గురించి అడగాలి
### ఎదురుదాడితో నిజాలు దాచలేరన్న హరీష్ రావు



**హైదరాబాద్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి తొండి చేయడంలో తోపు.. బూతులు తిట్టడంలో టాప్ అని బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు సెటైర్ వేశారు. ఈ రెండు విషయాల్లో ఆయన్ను కొట్టేవాడు లేరని విమర్శించారు. రుణమాఫీ చేయలేక చేతులెత్తేసినందుకు భేషరతుగా రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. అలాగే రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..రుణమాఫీ కాలేదని పత్రికల్లో వార్తలు వస్తున్నాయని.. రైతులు ధర్నా చేస్తున్నారని.. ప్రధాన ప్రతిపక్షంగా తాము సాక్ష్యాలతో చెబుతున్నామని హరీశ్‌రావు అన్నారు. ఇంత జరుగుతున్నా కళ్లు, చెవులు, నోరులేనట్టుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండపడ్డారు. ఇవాళ రాష్ట్రంలో చూస్తే హాస్టళ్లలో ఎలుకలు కొరుకుతున్నాయి.. డెంగ్యూ, మలేరియాతో ఆస్పత్రుల్లో మంచాలు దొరకట్లేవు..

మిగతా 2లో..

### హరీష్ క్యాంప్ ఆఫీస్‌పై

## కాంగ్రెస్ దాడి

### ప్రతిగా నల్లబ్యాడ్జీలతో బిఆర్ఎస్ నిరసనలు
### దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే హరీష్

**సిద్ధిపేట, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంప్ ఆఫీస్‌పై కాంగ్రెస్ కార్యకర్తల దాడికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన తెలిపారు. సిద్ధిపేట పట్టణంలో నల్ల కండువాలు

మిగతా 2లో..



## ఓపీ బంద్

### కోల్‌కతా ఘటనపై భగ్గుమన్న వైద్యులు
### విధులు బహిష్కరించి నిరసనలు.. ధర్నాలు
### కేవలం ఎమర్జెన్సీ కేసులు మాత్రమే హాజరు

**న్యూఢిల్లీ, ఆగస్ట్17 :** కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కాకరేపుతోంది. కోల్‌కతాలో జరిగిన ఘటనపై దేశంలో వైద్యులంతా ఏకతాటిపైకి వచ్చారు. గతంలో ఏవైనా ఘటనలు జరిగేటప్పుడు స్వరాష్ట్రంలో మాత్రమే నిరసనలు జరిగేవి. తీవ్రత ఆధారంగా దేశ వ్యాప్తంగా నిరసన గళం వినిపించేది. ప్రస్తుతం కోల్‌కతా ఘటనపై ప్రతి ఒక్కరూ న్యాయం కోసం నినదిస్తున్నారు. దేశంలో వైద్యులంతా ఐక్యమై రోడ్డెక్కారు. ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే.. తాము రోగుల ప్రాణాలు కాపాడతామంటూ వైద్యులు నినదిస్తున్నారు. మరోవైపు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఓవైపు సీబీఐ విచారణ కొనసాగుతుండగా.. త్వరగా విచారణ పూర్తిచేసి..నిందితులను కఠినంగా శిక్షించాలంటూ పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం నిరసనల్లో పాల్గొన్నారు. మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పశ్చిమబెంగాల్

మిగతా 2లో..

### రుణమాఫీ పేరుతో

## రైతులకు టోకరా

### 60 లక్షల్లో 22 లక్షల మందికే మాఫీ
### బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆగ్రహం



**హైదరాబాద్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** రుణమాఫీ పేరుతో రేవంత్‌రెడ్డి సర్కారు మరోసారి రైతులను మోసం చేసిందని శాసనసభలో బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. 60లక్షల మంది రైతులు అర్హులుండగా.. కేవలం 22 లక్షల మందికే రుణమాఫీ జరిగిందన్నారు. రూ.49వేలకోట్లు రుణమాఫీకి ఇవ్వాల్సి ఉండగా.. కేవలం రూ.17వేలకోట్లే ఇచ్చారని

మిగతా 2లో..

### గచ్చిబౌలిలో యంగ్ ఇండియా

## స్పోర్ట్స్ యూనివర్సిటీ

### ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై సీఎం రేవంత్ సమీక్ష
### కొత్త హైకోర్టు నుంచి మెట్రో మార్గాల అన్వేషణ

**హైదరాబాద్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు వరకు కనెక్టివిటీ రూట్ మ్యాప్‌ను అధికారులు సీఎంకు వివరించారు. అవుటర్ రింగ్‌రోడ్డు నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు వరకు కనెక్టివిటీ ఉండేలా రోడ్ మ్యాప్ తయారు చేయాలని సీఎం సూచించారు. ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్స్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని

మిగతా 2లో..



### దసరా నుంచి

## స్కిల్ వర్సిటీలో శిక్షణ

### అందుబాటులోకి దాదాపు 20 కోర్సులు
### ఉన్నతస్థాయి సమీక్షలో సీఎస్ శాంతికుమారి వెల్లడి



**హైదరాబాద్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష మేరకు రూపుదిద్దుకున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దసరా పండగ నుంచి కోర్సులు ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా

మిగతా 2లో..

### మహిళా కమిషన్ ఎదుట

## హాజరవుతా

### క్షమాపణలు చెప్పినా నోటీసులు ఇచ్చారు
### మహిళలపై జరిగిన అక్రమాలను నివేదిస్తా
### మోడీ పేరు చెబితేనే భయపడుతున్న రేవంత్
### బిజెపిలో కలవడమే రేవంత్ తదుపరి లక్ష్యం
### రుణమాఫీ పూర్తిగా జరిగే వరకు నిలదీస్తూనే ఉంటాం
### మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక



**హైదరాబాద్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణ మహిళా కమిషన్ జారీ చేసిన నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఈ నెల 24న కమిషన్ ఎదుట హాజరవుతానని తెలిపారు. గత ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగతాల వివరాలను కమిషన్‌కు అందజేస్తానని చెప్పారు. తాను బహిరంగ క్షమాపణలు చెప్పిన తర్వాత కూడా నోటీసులు ఇచ్చారన్నారు. మా మహిళా ఎమ్మెల్యేలపై సీఎం, నేతలు వ్యాఖ్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. తాను చట్టాలను గౌరవించే వ్యక్తినని చెప్పారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు హాజరుకావాలని కేటీఆర్‌కు మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకర్యంపై కేటీఆర్ మాట్లాడుతూ.. 'బస్సుల్లో కుట్లు

మిగతా 2లో..

### రుణమాఫీపై విపక్షాల

## రాజకీయం

### అందరికీ న్యాయం చేస్తామన్న మంత్రి తుమ్మల



7

## 19 సంస్థలతో రూ.31,500 కోట్ల విలువైన ఒప్పందాలు

### విదేశీ పర్యటనపై మంత్రి శ్రీధర్ బాబు వివరణ



7

### మంత్రి జూపల్లి కారుపై

## కాంగ్రెస్ వర్గాల దాడి

**జోగులాంబ గద్వాల్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** మంత్రి జూపల్లి కృష్ణారావు కారుపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేశారు. జూపల్లి డౌన్ డౌన్ అంటూ నిరసన తెలిపారు. గద్వాల జిల్లాలో రిజర్వాయర్ల పరిశీలనకు వెళ్తున్న జూపల్లి కృష్ణారావు కారును సరిత వర్గీయులు అడ్డుకొని రాళ్లతో దాడికి దిగారు. బిఆర్ఎస్ ఎంఎల్ఎ బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నందుకు నిరసనగా

మిగతా 2లో..

## 19న సూపర్ మూన్ దర్శనం

### కేవలం అమెరికా వాసులకే అదృష్టం



**న్యూఢిల్లీ, ఆగస్ట్17 :** అరుదైన సూపర్ మూన్ 2024 ఆగస్టు 19న కనిపించబోతున్నది. సోమవారం ఈ సంపూర్ణ చందగ్రహణం కనిపించనున్నది. అమెరికాలో సంపూర్ణ చందగ్రహనాన్ని అనేక పేర్లతో పిలుస్తారు. ముఖ్యంగా సూపర్ మూన్,

మిగతా 2లో..

quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే
QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 323 | ఆదివారం 18 ఆగస్టు 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## వైద్యుల భద్రతకు కమిటీ

### వెంటనే విధుల్లో చేరాలని కేంద్రం విజ్ఞప్తి

**న్యూఢిల్లీ,ఆగస్ట్17 :** కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి హత్యాచారానికి నిరసనగా దేశవ్యాప్త నిరసన చేపడుతున్న వైద్యులు తక్షణమే సమ్మె నిలిపివేయాలని కేంద్రం సూచించింది. వారి భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకటన చేసింది. దేశంలో సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేసింది.జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు నిరసనగా భారత వైద్య సంఘం (ఐఎంఏ) సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అత్యవసరం కాని వైద్య సేవలను 24 గంటల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ఆస్పత్రులలో ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో కమిటీ ఏర్పాటు చేస్తామని వైద్యులకు కేంద్రం హామీ ఇచ్చింది. వైద్యవృత్తిలో ఉన్నవారి భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు తెలియజేయాలని కోరింది.

# 14 ఎయిర్ పోర్టుల అభివృద్ధికి చర్యలు

## ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్ హబ్‌గా తూర్పు తీరప్రాంతం

**కుప్పం, దగదర్తి, సాగర్, తునిలో కొత్త ఎయిర్‌పోర్టులు**

**ఉడాన్ పథకం కింద కనెక్టివిటీ పెంచేందుకు కృషి**

**దేశంలో విమానయాన రంగం అభివృద్ధికి చర్యలు**

**విమానయాన అధికారులతో సిఎం చంద్రబాబు చర్చలు**

**వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**



**న్యూఢిల్లీ, ఆగస్ట్17 :** ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన సేవలపై పౌర విమానయాన శాఖ దృష్టిసారించింది. రాష్ట్రానికి మరిన్ని ఎయిర్ పోర్టులు తీసుకొస్తామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి పదవి చేపట్టిన తర్వాత తొలిసారి టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు. మంత్రి తన కార్యాలయానికి చంద్రబాబును సాదరంగా ఆహ్వానించారు. తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన రంగం కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఏపీలో విమానయాన రంగ అభివృద్ధి పై విమానయాన శాఖ అధికారులతో చంద్రబాబు, రామ్మోహన్ నాయుడు సుధీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. దాదాపు రెండున్నర గంటలపాటు ఆ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో నూతన ఎయిర్ పోర్టుల నిర్మాణం గురించి అధికారులతో చర్చించారు. ఎయిర్ పోర్టుల అభివృద్ధి, హెలికాప్టర్, డ్రోన్ సేవలు, సి ప్లెయిన్, విమాన సేవల పెంపు అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. విమానయాన

మిగతా 2లో..



# ఓపీ బంద్

**కోల్‌కతా ఘటనపై భగ్గుమన్న వైద్యులు**

**విధులు బహిష్కరించి నిరసనలు.. ధర్నాలు**

**కేవలం ఎమర్జెన్సీ కేసులు మాత్రమే హాజరు**

**న్యూఢిల్లీ, ఆగస్ట్17 :** కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కాకరేపుతోంది. కోల్‌కతాలో జరిగిన ఘటనపై దేశంలో వైద్యులంతా ఏకతాటిపైకి వచ్చారు. గతంలో ఏవైనా ఘటనలు జరిగేటప్పుడు స్వరాష్ట్రంలో మాత్రమే నిరసనలు జరిగేవి. తీవ్రత ఆధారంగా దేశ వ్యాప్తంగా నిరసన గళం వినిపించేది. ప్రస్తుతం కోల్‌కతా ఘటనపై ప్రతి ఒక్కరూ న్యాయం కోసం నినదిస్తున్నారు. దేశంలో వైద్యులంతా ఐక్యమై రోడ్డెక్కారు. ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే.. తాము రోగుల ప్రాణాలు కాపాడతామంటూ వైద్యులు నినదిస్తున్నారు. మరోవైపు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఓవైపు సీబీఐ విచారణ కొనసాగుతుండగా.. త్వరగా విచారణ పూర్తిచేసి..నిందితులను కఠినంగా శిక్షించాలంటూ పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం నిరసనల్లో పాల్గొన్నారు. మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పశ్చిమబెంగాల్

మిగతా 2లో..

# మోదీతో చంద్రబాబు భేటీ

**ఆర్థిక అంశాలపైనే ప్రధానంగా చర్చ**

**పోలవరం, రాజధానికి నిధులపై ప్రస్తావన**

**రుణపరిమితి పెంచాలని విన్నవించినట్లు సమాచారం**

**పలువురు కేంద్రమంత్రులతోనూ చర్చలు**



**న్యూఢిల్లీ,ఆగస్ట్17 :** ఏపీ సీఎం చంద్రబాబు దిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధానితో చర్చించినట్లు సమాచారం. ముఖ్యంగా రుణాలు రీ షెడ్యూల్ చేయాలని కోరినట్లు తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును భరిస్తామని కేంద్రం హామీ ఇచ్చిన నేపథ్యంలో..

మిగతా 2లో..

## పోలవరం కాలువ దస్త్రాల దహనం

### కలకలం రేపుతున్న దుశ్చర్య



**ధవళేశ్వరం, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్)::** మదనపల్లె ఘటన మరచిపోక ముందే.. పోలవరం ప్రాజెక్టు పరిపాలనా కార్యాలయం దస్త్రాలు దగ్ధమవడం కలకలం సృష్టిస్తోంది. పోలవరం ఎడమ ప్రధాన కాల్వకు సంబంధించిన దస్త్రాలు దగ్ధమయ్యాయి. కార్యాలయంలోని అధికారులే కాల్చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూసేకరణకు సంబంధించి లబ్దిదారులకు పరిహారం విషయంలో అక్రమాలు బయటకు వస్తాయనే ఈ ఘటనకు పాల్పడి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనా స్థలంలో సగం కాలిపోయిన దస్త్రాలను ధవళేశ్వరం

మిగతా 2లో..

## వైకాపాకు ఆళ్ల నాని రాజీనామా



### వ్యక్తిగత కారణాలని వివరణ

**ఏలూరు, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని వైఎస్ జగన్‌కు బిగ్ షాక్ ఇచ్చారు. వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసేశారు. గతంలో పార్టీ పదవులకు మాత్రమే రాజీనామా చేసిన ఆళ్ల నాని.. ఇప్పుడు ఏకంగా పార్టీకే రిజైన్ చేశారు. వ్యక్తిగత కారణాలతోనే పార్టీకి రాజీనామా చేసినట్లు ఆళ్ల నాని ప్రకటించారు. ఇదే విషయమై ఆళ్ల నాని మీడియాతో మాట్లాడారు.. గతంలో

మిగతా 7లో..

## ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు

### నిషేధం ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు


**అమరావతి, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. మొత్తం 12 శాఖల్లో బదిలీలకు ఆమోదం తెలిపింది. ఆగస్టు 19 నుంచి 31వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని తాత్కాలికంగా నిలివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెవెన్యూ, పంచాయితీ రాజ్, పురపాలక, గ్రామ వార్డు సచివాలయలు, గనులు, పౌర సరఫరాలు, అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఇంజినీరింగ్ ఉద్యోగులు, దేవాదాయ, అటవీ, రవాణా, పరిశ్రమలు, విద్యుత్, వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలోని ఉద్యోగుల బదిలీలకు అనుమతిచ్చింది. మరోవైపు ఉపాధ్యాయులు, వైద్యారోగ్య సిబ్బంది బదిలీలకు దూరంగా ఉన్నారు. ప్రజా సంబంధిత సేవల్లో ఉండే శాఖల్లో మాత్రమే బదిలీలకు అనుమతించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ నెలాఖరు లోగా ఈ పక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్సైజ్ శాఖలో బదిలీలకు సెప్టెంబర్ 5 నుంచి 15వరకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## టీటీడీ పరిపాలనా భవనంలో అగ్నిప్రమాదం

### ఘటనలో పలు దస్త్రాలు దగ్ధం

**తిరుపతి, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** తిరుపతిలోని తితిదే పరిపాలనా భవనంలో శనివారం సాయంత్రం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో పలు దస్త్రాలు దగ్ధమయ్యాయి. తితిదే పరిధిలోని 13 ఆలయాలకు సంబంధించిన దస్త్రాలు దగ్ధమైనవాటిలో ఉన్నట్టు ప్రాథమికంగా

మిగతా 7లో..



## దొంగే దొంగ అన్నట్లుగా వైసీపీ తీరు

**పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు**

**నిధులను పక్కదారి పట్టించి ప్రాజెక్టును ముంచారు**

**అవినీతి బయటపడుతుందనే దస్త్రాల కాల్చివేత**

**మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం**



**న్యూఢిల్లీ, ఆగస్ట్17 :** పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఐదేళ్లపాటు అధికారంలో ఉండి పోలవరాన్ని గోదావరిలో ముంచేసిన వాళ్లు ఇప్పుడు మాట్లాడుతున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తీరు చూస్తుంటే దొంగే..

మిగతా 2లో..

## సంక్షేమానికి వెంకయ్య జీవితం అంకితం

**స్వర్ణభారతి ట్రస్ట్ వార్షికోత్సవంలో ఉపరాష్ట్రపతి**

**వెంకయ్య సేవలను కొనియాడిన ధన్‌ఖడ్**

**నెల్లూరు, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ నెల్లూరులో పర్యటించారు. శనివారం ఉదయం అక్షర విద్యాలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, రాష్ట్ర గవర్నర్

మిగతా 2లో..

## 19న సూపర్ మూన్ దర్శనం

### కేవలం అమెరికా వాసులకే అదృష్టం



**న్యూఢిల్లీ, ఆగస్ట్17 :** అరుదైన సూపర్ మూన్ 2024 ఆగస్టు 19న కనిపించబోతున్నది. సోమవారం ఈ సంపూర్ణ చందగ్రహణం కనిపించనున్నది. అమెరికాలో సంపూర్ణ చందగ్రహనాన్ని అనేక పేర్లతో పిలుస్తారు. ముఖ్యంగా సూపర్ మూన్, బ్లూమూన్, స్టర్జన్ మూన్

మొదటి పేజీ తరువాయి..

## అన్నదాతల ఆందోళన

కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. ఇలాగే పులచోట్ల రుణమాఫీపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రుణాలు మాఫీ కాలేదంటూ అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు. మూడో విడుతలోనూ తమకు బాంకు లోన్లు మాఫీ కాకపోవడంతో ఆదిలాబాద్ జిల్లాలోని తలమడుగు మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మకు పాడెకట్టి శవయాత్ర నిర్వహించారు. ఓ రైతు ముందు నడుస్తుండగా డప్పు చప్పుళ్లు, వాయిద్యాల మధ్య ముఖ్యమంత్రి పాడెను తలమడుగులో ఊరేగించారు. ఈ శవయాత్రలో సుమారు 500 మంది రైతులు పాల్గొన్నారు. ఇక పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయలేదంటూ సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలో రైతులు రోడ్డుపై బైఠాయించారు. తమ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా వేంపేట గ్రామంలో రుణమాఫీ జరగలేదని కెనరా బ్యాంక్ ముందు రైతుల ధర్నాకు దిగారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని మొలంగూర్ ఇండియన్ బ్యాంక్ ఎదుట రుణమాఫీ కానీ రైతులు భారీ ఆందోళన నిర్వహించారు. బ్యాంకు షెటర్ మూసి ధర్నాకు చేశారు. తమ రుణాలు మాఫీ చేయాలంటూ అధికారులతో రైతుల వాగ్వాదానికి దిగారు. దీంతో బ్యాంకు మేనేజర్ రైతులకు సర్దిచెప్పడంతో శాంతించారు. సాంకేతిక కారణాలతో కొందరు రైతులకు రుణాలు మాఫీ కాలేదని.. వారంతా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. 100 శాతం రుణాలు మాఫీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. కొన్ని కారణాలతో పలువురు రైతులకు రుణాలు మాఫీ కాకపోయినా.. వారి ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ రూ. 2 లక్షల రుణమాఫీ పేరుతో అబద్ధపు రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. 'ఎల్లుండి నుంచి క్షేత్ర స్థాయికి వెళ్తాం. గ్రామ స్థాయి నుంచి రుణమాఫీ కానీ రైతుల వివరాలు సేకరిస్తాం. ముఖ్యమంత్రి, మంత్రుల నియోజక వర్గాల మీద ప్రత్యేక దృష్టి పెడతాం. వివరాలన్నీ వ్యవసాయ శాఖ అధికారులకు, కలెక్టర్లకు అందజేస్తాం. ఆ తర్వాత సచివాలయంలో అధికారులకు ఇస్తాం. అయినా న్యాయం జరగకపోతే ప్రత్యక్ష పోరాటానికి దిగుతాం. రాష్ట్ర వ్యాప్తంగా 40 శాతం మాత్రమే రుణ మాఫీ జరిగింది. ఇంకా 60శాతం మంది రైతులకు కాలేదు. వారంతా వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## గచ్చిబౌలిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ

ఆదేశించారు. కొత్త హైకోర్టు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ప్రణాళికలు చేయాలన్నారు. రోడ్, మెట్రో మార్గాలకు భూసేకరణ ఇతర అంశాలపై అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. త్వరగా పూర్తి స్థాయి ప్రణాళికలు, రూట్ మ్యాప్ సిద్ధం చేసి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. తెలంగాణలో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హకీంపేట లేదా గచ్చిబౌలిలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి ప్రతిపాదించారు. స్పోర్ట్స్ మెడిసిన్, స్పోర్ట్స్ సైన్స్ సహా సుమారు డజనుపైగా కోర్సులు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల సియోల్‌లో కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీలో భాగస్వామ్యానికి కేఎన్ఎస్‌యూ ప్రాథమికంగా అంగీకరించిందని ఈ సందర్భంగా సీఎం తెలిపారు.

## సవాల్‌కు సై

పల్లెల్లో పారిశుద్ధ్యం పడకెక్కిందని అన్నారు. చోర్ ఉల్టా కొత్వాల్‌కే డాంటే అన్నట్టుగా తానే రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీలో కోత.. మాటలేమో రోత అన్నట్టుగా రేవంత్ రెడ్డి వైఖరి ఉందన్నారు. బూతులు తిడితే రైతు రుణమాఫీ పూర్తవుతుందా? అని ప్రశ్నించారు. రంకెలు వేస్తే అంకెలు మారిపోవని, అబద్దాలు నిజమైపోవని తెలిపారు. పాలకుడిగా రేవంత్ రెడ్డి పాపాలు మూటగట్టుకున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. రైతులకు తీరని ద్రోహం చేశావు.. దేవుళ్లకు తీరని అపచారం చేశావని మండిపడ్డారు. దేవుళ్ల మీద ఒట్టు పెట్టి, మాట తప్పిన పాపం ఊరికే పోదని అన్నారు. రేవంత్ రెడ్డి ఎంతసేపు తనను వ్యక్తిగతంగా నిందించే ప్రయత్నం చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కొడంగల్‌లో ఓడిపోలేదా? రాజకీయ సన్యాసం తీసుకున్నావా? అని నిలదీశారు. ప్రజల కోసం,తెలంగాణ రాష్ట్రం కోసం రెండుసార్లు ఎమ్మెల్యే పదవికి, ఒకసారి మంత్రి పదవికి తమ నాయకుడు కేసీఆర్ చెబితే రాజీనామా చేసిన చరిత్ర తమకు, బీఆర్ఎస్‌కు పార్టీకి ఉన్నదని హరీశ్‌రావు తెలిపారు. చంద్రబాబు సంకల జొర్రి, రైఫిల్ పట్టుకుని తెలంగాణ ప్రజల మీదకు బయల్దేరిన చరిత్ర నీది అని మండిపడ్డారు. అదే తెలంగాణ ప్రజల కోసం రాజీనామా చేసిన చరిత్ర నాది అని అన్నారు. రుణమాఫీ చేసినా.. రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి రంకెలు వేస్తున్నారని మండిపడ్డారు. పంద్రాగస్టులోపు సంపూర్ణంగా రుణమాఫీ చేయాలని, ఆరు గ్యారంటీల్లో ఉన్న 13 హామీలను సంపూర్ణంగా చేయండి.. నేను నా పదవి వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నానని ఆనాడు హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద చెప్పానని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రజల కంటే, రైతుల కంటే నా పదవి ముఖ్యం కాదని చెప్పిన అని తెలిపారు. అధికారం దక్కించుకోవడానికి మోసం, అధికారం నిలుపుకోవడానికి మోసం, నీ 8 నెలల ప్రయాణమంతా కూడా మోసాల చరిత్రనే అని హరీశ్‌రావు మండిపడ్డారు. మోసాలు తప్ప మాట మీద నిలబడ్డ చరిత్ర లేదని ఎద్దేవా చేశారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతుబంధు కింద 70వేల కోట్లను రైతులకు నగదు బదిలీ చేశామని తెలిపారు. రుణమాఫీ కింద 30వేల కోట్లను అందించామని చెప్పారు. తొమ్మిదిన్నరేళ్లలో లక్ష కోట్ల రూపాయాలను రైతులకు అందజేశామని గుర్తుచేశారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టి, అధికారంలోకి వచ్చాక ఉసూరుమనిపించారని అన్నారు. రైతులకు రైతు భరోసా అని, రైతు కూలీలకు, కౌలుదారులకు ఇస్తానని చెప్పి అందరికీ ఎగనామం పెట్టారని అన్నారు. రైతు బంధు ఎగ్గొట్టి.. ఆ పైసలును రుణమాఫీకి డైవర్ట్ చేసి.. దాన్ని కూడా తూతూ మంత్రం చేశారని విమర్శించారు.

## హరీష్ క్యాంప్ ఆఫీస్‌పై కాంగ్రెస్ దాడి

కప్పుకుని నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహించారు. భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా క్యాంప్ ఆఫీస్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో హరీశ్‌రావు రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను చించివేశారు. ఈ నేపథ్యంలో సిద్దిపేట పట్టణంలో పోలీసులు భారీగా మోహరించారు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. మరోవైపు హరీశ్ రావుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ కార్యకర్తలు క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కాగా, ఇరుపక్షాల పోటాపోటీ ప్రదర్శణలతో సిద్దిపేటలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ నేతలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ గూండాలు తమ కార్యకర్తలపై దాడులకు తెగపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం అర్ధరాత్రి సిద్ధిపేటలో జరిగిన ఘటనపై స్పందించిన హరీష్ రావు.. కాంగ్రెస్ నేతల తీరును తీవ్రంగా ఖండించారు. సిద్ధిపేట ఎమ్మెల్యే అధికారిక నివాసంపై అర్ధరాత్రి కాంగ్రెస్ గూండాలు దాడి చేసి తాళాలు పగలగొట్టారని హరీష్ రావు ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం దారుణం అన్నారు. ఈ దాడిని అడ్డుకోవాల్సిన పోలీసులే దుండగులను రక్షించడం మరింత శోచనీయం అని విమర్శించారు. ఒక ఎమ్మెల్యే నివాసంపైనే ఇంత దారుణంగా దాడి జరిగిందంటే.. ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. పోలీసుల సమక్షంలో ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం కాంగ్రెస్ మార్క్ పాలనకు నిదర్శనం అని విమర్శించారు. ఈ ఘటనపై రాష్ట్ర డీజీపీ వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. సిద్ధిపేటలో అర్ధరాత్ర ఫ్లెక్సీ వార్ జరిగింది. అర్ధరాత్రి హైడ్రామా నడిచింది. మాజీ మంత్రి హరీష్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కోరుతూ సిద్ధిపేటలో ఫ్లెక్సీలు వెలిశాయి. 'రూ. 2 లక్షల రుణమాఫీ అయింది. నీ రాజీనామా ఎటు పాయె.. అబద్దాల హరీశ్ రావు' అంటూ సిద్ధిపేట కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ పేరిట పట్టణంలో ఫ్లెక్సీ బ్యానర్లు వెలిశాయి. ఈ ఫ్లెక్సీలపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

## ఓపీ బంద్

బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు ఈ ఘటనలో నిందితులందరిని తక్షణమే అరెస్ట్ చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం కేసులో ఆసుపత్రిలోని కొందరు వైద్యులు, సిబ్బంది పాత్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ ఘటనపై తెలుగు రాష్టాల్లో వైద్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), ఫ్యాకల్టీ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ దేశశ్యాప్తంగా నిరసనకు పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా శనివారం 24 గంటలపాటు వైద్య సేవల బంద్ చేయాలని నిర్ణయించాయి వైద్య సంఘాలు. అత్యవసర సేవలు మినహా అన్ని ఆరోగ్య సేవలు, సాధారణ సేవలు శస్త్రచికిత్సలు శనివారంఉదయం 6 నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు తెలిపింది. డాక్టర్లు కేవలం ఎమర్జెన్సీ కేసులను మాత్రమే అటెండ్ అవ్వాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వెల్లడించింది. ఐఎంఏ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఈ సమ్మెకు దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, మెడికల్ సిబ్బంది సైతం తమ సంఘీభావం ప్రకటించి ఓపీ సేవలను నిలిపివేశారు. ఈ క్రమంలో ఓపీ సేవలు నిలిచిపోవటంతో దేశవ్యాప్తంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## సంక్షేమానికి వెంకయ్య జీవితం అంకితం

జస్టిస్ అబ్దుల్ నజీర్ దంపతులకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఘనస్వాగతం పలికారు. స్వర్ణభారత్ ట్రస్టు 23వ వార్షికోత్సవ సభలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు. జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. సంక్షేమ కార్యక్రమాల కోసం వెంకయ్యనాయుడు జీవితం అంకితం చేశారు. గ్రామీణ భారతంలో సేవకు ఆయన అంకితమయ్యారు. సమరయోధుల కలలు నేడు సాకారమవుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ దంపతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఘన స్వాగతం పలికారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, ఐజీ రాజీవ్ కుమార్ మీనా, డిఐజీ షిమోషి బాజ్ పారు, ఎస్.పి సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా.శిరీష తదితర అధికారులు ప్రజాప్రతినిధులు భారత ఉప రాష్ట్రపతి దంపతులకు స్వాగతం పలికినవారిలోఉన్నారు. అనంతరం భారత ఉప రాష్ట్రపతి నెల్లూరు జిల్లాలోని అక్షర విద్యాలయ క్యాంపస్ స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం స్వర్ణ భారత ట్రస్ట్ 23 వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## 19న సూపర్ మూన్ దర్శనం

బ్లూమూన్, స్టర్జన్ మూన్ అని రకరకాలుగా పిలుస్తుంటారు. 'సూపర్' అనేది చంద్రుడి భ్రమణాన్ని సూచిస్తుంది. ఈ నెలలో చంద్రుడు భూమికి కాస్త దగ్గరగా రాబోతున్నాడు. అప్పుడు కాస్త పెద్దగా, ప్రకాశవంతంగా కనిపించనున్నాడు. భారీ ఖగోళ విశేషం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న వారందరికీ ఇదో శుభవార్త. ఇంతకు ముందు నివేదించినట్లుగా, ఈ సంవత్సరం మనం వరుసగా నాలుగు సూపర్‌మూన్‌లను చూస్తాము. నాలుగింటిలో మొదటిది ఆగస్టు 19న సోమవారం మధ్యాహ్నం 2:26 ఖఓ ఇఆ÷ుకి (సుమారు 12:00 ఒఓ ఎ÷ు) కనిపించనున్నది. నాసా ప్రకారం, చంద్రుడు భూమికి 90 శాతం దగ్గరగా ఉన్నప్పుడు సూపర్‌మూన్ సంభవిస్తుంది. సూపర్‌మూన్ అనే పదాన్ని ఖగోళ శాస్త్రవేత్త రిచర్డ్ నోల్లే 1979లో ఉపయోగించారు. ఫుల్ సూపర్‌మూన్‌లు సంవత్సరంలో ప్రకాశవంతమైన , అతిపెద్ద పౌర్ణమిగా ప్రసిద్ధి చెందాయి. ఇది సాధారణ చంద్రుని కంటే 30 శాతం ప్రకాశవంతంగా , 14 శాతం పెద్దదిగా కనిపిస్తుంది. పరిమాణం , ప్రకాశం గణనీయంగా ఎక్కువగా కనిపించినప్పటికీ, దృగ్విషయం సమయంలో వ్యత్యాసాన్ని చెప్పడం చాలా కష్టం.

## రుణమాఫీ పేరుతో రైతులకు టోకరా

విమర్శించారు. రుణమాఫీ కాని రైతులను కూడా మోసం చేసేందుకే దరఖాస్తులు చేసుకోమన్నారని.. ఇదీ మోసమే ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయలేకనే రేవంత్ సర్కార్ చేతులెత్తేసిందని ఆరోపించారు. రైతుల నుంచి వస్తున్న వ్యతిరేకతను తగ్గించేందుకు కొత్త డ్రామాకు తెరతీశారన్నారు. రైతులందరికీ రుణాలు మాఫీ చేసామంటున్న సీఎం తమ రుణాలు మాఫీ కాలేదంటూ క్షేత్రస్థాయిలో నిరసనలు తెలుపుతున్న రైతులకు ఏం సమాధానం చెప్తారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దమ్ముంటే గ్రామాలకు వెళ్లి పూర్తి స్థాయిలో రైతులకు రుణాలు మాఫీ అయ్యాయో లేదో ఆరా తీయాలన్నారు. మూడువిడతల్లో రుణమాఫీ చేసిన రైతుల వివరాలు వారం రోజుల్లోగా ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న రైతుల రుణాలను ప్రభుత్వం ఈ నెలాఖరులోగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా పథకానికి మార్గదర్శకాలపై ఏర్పాటైన కేబినెట్ కమిటీ తక్షణమే ప్రభుత్వానికి రిపోర్ట్ సమర్పించాలన్నారు. నివేదికపై చర్చించి రైతు భరోసా స్కీమ్ గైడ్‌లైన్స్‌ను ఖరారు చేసేందుకు వెంటనే అసెంబ్లీని సమావేశ పరచాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఖరీఫ్ సీజను డబ్బులను ఈ నెలాఖరులోగా రైతులకు ఇవ్వాలన్నారు. వరంగల్‌లో రుణమాఫీ కృతజ్ఞత సభ పెట్టండి.. రైతులే మిమ్మల్ని ఏమని ప్రశ్నిస్తారో చూడాలన్నారు.

## మంత్రి జూపల్లి కారుపై దాడి

దాడి చేశారు. సరిత తిరుపతయ్య ఇంటికి మంత్రి జూపల్లి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళన చేయడంతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మధ్యలోనే కారు దిగి తన ఇంటికి వెళ్లిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## దొంగే దొంగ అన్నట్లుగా వైసీపీ తీరు

దొంగా దొంగా అని అరచినట్లు ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు నిధుల విడుదల కోసం ఢిల్లీ వెళ్లిన మంత్రి నిమ్మల ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. 2014-19 మధ్య గత టీడీపీ ప్రభుత్వం పోలవరానికి రూ.11,500 కోట్లకు పైగా ఖర్చు పెట్టిందని, ఆ సమయంలో కేంద్రం రీయింబర్స్‌మెంట్ ద్వారా రూ.6వేల కోట్లు మాత్రమే ఇచ్చిందని మంత్రి వెల్లడించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రూ. 4,167కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని, కానీ మా హయాంలో జరిగిన పనితో కలుపుకుని రీయింబర్స్‌మెంట్ కింద రూ.8,382కోట్లు వచ్చాయని గుర్తు చేశారు. అలా వచ్చిన పోలవరం నిధులను ప్రాజెక్టు కోసం ఖర్చుపెట్టకుండా దారి మళ్లించిన ఘటన వైసీపీదే అంటూ మంత్రి ఆగ్రహించారు. కేంద్రం నిధుల కోసం ఎదురు చూడకుండా రాష్ట్ర ఖజానా నుంచే ఖర్చు చేసిన చరిత్ర టీడీపీది అని చెప్పుకొచ్చారు. పోలవరం ప్రాజెక్టు గైడ్ బండ్ కుంగిపోవడం సహా అంచనాలు పెంచి టెండర్లు పిలిచిన అంశాలన్నీ ఒక్కొక్కటిగా బయటికొస్తున్నట్లు మంత్రి తెలిపారు. శాఖాపరంగా దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. వైసీపీ హయాంలో ఎగువ కాఫర్ డ్యామ్ నిర్మాణం పూర్తికాకపోవడం వల్ల 2020 భారీ వరదలకు డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నమాట వాస్తవం కాదా అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను మంత్రి నిమ్మల ప్రశ్నించారు. దీనిపై ఐఐటీ హైదరాబాద్ నిపుణులు ఇచ్చిన నివేదిక వాస్తవం కాదా అంటూ ఆగ్రహించారు. 2014-19మధ్య ఉన్న ఏజెన్సీలను రద్దు చేయడం వల్లే కొత్త ఏజెన్సీ పనులు చేపట్టడానికి 13నెలల సమయం పట్టిందని మంత్రి చెప్పారు. వైసీపీ తీరు వల్ల ఆ 13నెలల సమయమంతా వృథా అయ్యిందని ధ్వజమెత్తారు. ఒకే పనిని రెండు ఏజెన్సీలతో చేయిస్తే ఎవరు బాధ్యత వహిస్తారంటూ పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) లేఖ రాయడం నిజం కాదా జగన్ అంటూ మంత్రి ధ్వజమెత్తారు. ఏజెన్సీలను మార్చడం సరికాదంటూ పీపీఏ మినట్స్‌లో నమోదు చేసిన విషయం నిజమా.. కాదా?. ఈ ప్రశ్నలన్నింటికీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలంటూ మంత్రి నిమ్మల సవాల్ విసిరారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన పాపాలకు సాక్ష్యాలు లేకుండా చేయాలని ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని మంత్రి నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దసరా నుంచి
## స్కిల్ వర్సిటీలో శిక్షణ

దాదాపు 20కోర్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆమె వెల్లడించారు. ప్రాథమికంగా ఆరు కోర్సులను ముందుగా ప్రారంభించాలని నిర్ణయించినట్లు సీఎస్ వివరించారు. స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం, విధివిధానాలు, కోర్సుల ప్రారంభం తదితర అంశాలపై శనివారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించినట్లు సీఎస్ శాంతి కుమారి వెల్లడించారు. ముచ్చర్ల వద్ద కేటాయించిన 57ఎకరాల స్థలంలో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన విషయాన్ని సీఎస్ గుర్తు చేశారు. నిర్మాణ పనులు ముగిసేంతవరకు తాత్కాలిక భవనంలో తరగతులు నిర్వహిస్తామని శాంతి కుమారి తెలిపారు. తరగతులను ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా, నాక్ లేదా నిథమ్ కళాశాలలో నిర్వహిస్తామని ఆమె చెప్పుకొచ్చారు. ఇప్పటికే విశ్వవిద్యాలయం ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రాను, కో-ఛైర్మన్‌గా శ్రీనివాస సి.రాజును నియమించినట్లు పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దాదాపు 140కంపెనీలు భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపుతున్నాయని, దాదాపు 20కోర్సులను ప్రారంభించేం దుకు ప్రణాళికలు రూపొందించినట్లు సీఎస్ శాంతి కుమారి వెల్లడించారు. తొలుత స్కూల్ ఆఫ్ ఈ-కామర్స్, లాజిస్టిక్స్ రిటైల్ విభాగంలో సర్టిఫికెట్, డిఎ÷-లొమా కోర్సులను ప్రారంభిస్తామని సీఎస్ శాంతి కుమారి పేర్కొన్నారు. దేశంలో ప్రముఖ కార్పొరేట్ సంస్థలైన ఎస్బీఐ, ఎన్ఏసీ, డా.రెడ్డి, టీవీఏజీఏ, అదానీ, సీఐఐ కంపెనీలు భాగస్వాములుగా ఉండేందుకు అంగీకరించాయని ఆమె వెల్లడించారు. ఈ సంస్థలు తమ కంపెనీల్లోని వివిధ విభాగాల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ లోగో, వెబ్ సైట్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. కోర్సు పూర్తి చేసిన వారికి ఆకర్షణీయమైన వేతనంతో ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సీఎస్ శాంతి కుమారి సూచించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక, పరిశ్రమల శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, జయేశ్ రంజన్, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొ.వెంకటరమణ, శ్రీనిరాజు, వీవీఎల్ఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం దస్త్రాల దహనం

పోలీసుల స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు. కాల్చివేసిన దస్త్రాలను ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివజ్యోతి, డీఎస్పీ భవ్య కిషోర్, స్పెసల్ డిప్యూటీ కలెక్టర్ పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అందజేసిన పరిహారానికి సంబంధించిన దస్త్రాలుగా ప్రాథమికంగా నిర్ధరించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనుమతి తీసుకోకుండానే శుక్రవారం రాత్రి దస్త్రాలను దగ్ధం చేసిన కార్యాలయ సిబ్బందిని అధికారుల బృందం విచారిస్తోంది.

## 14 ఎయిర్ పోర్టుల అభివృద్ధికి చర్యలు

రంగ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చంద్రబాబు పలు సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన రంగానికి సంబంధించి కీలక అంశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఏపీలో 14 ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేస్తాం. నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉండడానికి ప్రధాన కారణం చంద్రబాబు. కృతజ్ఞతలు తెలియజేస్తూ నా కార్యాలయానికి ఆహ్వానించా. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఏడు విమానాశ్రయాల్లో కార్యకలాపాలు జరుగు తున్నాయి. విశాఖపట్టణం, విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, కర్నూలు, కడప విమానాశ్రయాల్లో రాకపోకలు సాగుతున్నాయి. టెర్మినల్ భవనాల విషయంలో అవసరాల మేర ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై చర్చించాం. కొత్త విమానాశ్రయాల ఏర్పాటు గురించి మాట్లాడాను. రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయిస్తే విమానయాన శాఖ తరపు నుంచి వెంటనే చర్యలు చేపడతాం అని' కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. కుప్పం, దగదర్తి (నెల్లూరు), నాగార్జున సాగర్, తునిలో కొత్త విమానాశ్రయాల అభివృద్ధి కోసం పలు ప్రతిపాదనలు ఉన్నాయి. తాడేపల్లిగూడెంలో ఉన్న ఎయిర్ స్ట్రిప్ డెవలప్ చేసే అంశం గురించి ఆలోచన చేస్తాం. సీఎం చంద్రబాబు నుంచి వచ్చిన ప్రతిపాదనలకు మా శాఖ నుంచి పూర్తిస్థాయిలో సహకారం ఉంటుంది. పుట్టపర్తిలో ఉన్న ప్రైవేటు విమానాశ్రయాన్ని పబ్లిక్ విమానాశ్రయంగా మార్చే అంశం గురించి చర్చించాం. తూర్పు తీర ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్‌ను లాజిస్టిక్ హబ్‌గా మార్చాలన్నది చంద్రబాబు నాయుడు విజన్. అందుకు విమానాశ్రయాల పాత్ర ప్రధానంగా ఉంటుంది. 30 ఏళ్ల తర్వాత ఏర్పడబోయే పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడే ఆలోచన చేశాం. ఒక్కో విమానాశ్రయానికి వందల ఎకరాల భూమి కావాలి. భవిష్యత్తులో భూములు లభ్యత తక్కువగా ఉంటుంది. భవిష్యత్తు అవసరాల మేరకు కొత్త విమానాశ్రయాల నిర్మాణం చేపట్టాలన్నది సీఎం చంద్రబాబు ఆలోచన. చిన్న విమానాశ్రయాల కనెక్టివిటీ పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వంలో ఉడాన్ పథకం ఉంది. ఆ పథకం ఉపయోగించుకుని రాష్ట్రంలో విమానాశ్రయాల కనెక్టివిటీని మరింత పెంచాలని చూస్తున్నాం. సి-ప్లేన్ పాలసీ ప్రకారం ప్రకాశం బ్యారేజ్ బ్యాక్ వాటర్‌లో వాటర్ ఏరో డ్రోమ్ ఏర్పాటు గురించి చర్చించాం. నాగార్జునసాగర్, కోస్తా తీరంలో చాలా చోట్ల సీ ప్లేన్ సామర్థ్యాన్ని పెంపొందిస్తాం. ప్రతి జిల్లాకు ఒక హెలిపోర్టు ఏర్పాటు చేసి పర్యాటకం, మెడికల్ ఎమర్జెన్సీ సందర్భాల్లో ఆ సేవలు వినియోగించుకునేలా ప్రతిపాదనలు ఉన్నాయి అని' కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వివరించారు.

## మోదీతో చంద్రబాబు భేటీ

ఆయా నిధుల మంజూరుపై ప్రధానితో మాట్లాడినట్లు తెలుస్తోంది. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం చేయనున్నట్లు ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఈ నిధుల విడుదలపైనా చంద్రబాబు వాకబు చేసినట్లు సమాచారం. అంతేకాకుండా వెనకబడిన జిల్లాల జాబితాలో ఉన్న 8 జిల్లాలకు ఆర్థికసాయం కింద నిధులు విడుదల చేయాలని ప్రధాని మోదీని చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్టు విషయంలో వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుని నిధులు విడుదల చేయాలని ప్రధానమంత్రి మోదీని చంద్రబాబు కోరినట్లుగా తెలుస్తోంది. ప్రధానితో ఆయన సుదీర్ఘంగా సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చలు జరిపారు. ముఖ్యంగా రాష్ట్రానికి రుణ పరిమితి పెంచడంతో పాటు రాజధానికి ఇప్పిస్తామన్న పదిహేను వేల కోట్ల నిధుల గురించి.. ఇతర గ్రాంట్ల గురించి చర్చించినట్లుగా తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డి హయాంలో చేసిన అప్పులను రీషెడ్యూల్ చేయాలని ఏపీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో ప్రధానంగా కోరుతోంది. ఈ అంశంపైనా ప్రధాని మోదీకి నివేదిక ఇచ్చినట్లుగా చెబుతున్నారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన ఆర్థిక విధ్వంసం వల్ల ఏపీ ఆర్థిక పరిస్థితి అత్యంత ఘోరంగా మారింది. ఈ క్రమంలో ఆర్థిక వ్యవస్థను దారిలో పెట్టుకోవాలంటే కేంద్ర సాయం అవసరమని భావిస్తున్నారు. ఈ క్రమంలో పలు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ముందు పెట్టింది. కేంద్ర ప్రభుత్వంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోంది . బీజేపీకి పూర్తి మెజార్టీ లేకపోవడంతో టీడీపీ మద్దతు కీలకం. అందుకే టీడీపీ కీలక ప్రయోజనాలను సాధించుకుంటోందన్న అభిప్రాయం జాతీయ రాజకీయాల్లో ఉంది. చంద్రబాబు పర్యటనలో రాజకీయ చర్చలు కూడా చోటు చేసుకున్నాయని అంటున్నారు. ఆందప్రదేశ్ లో ఇటీవలి కాలంలో బయటపడుతున్న స్కాములు.. జగన్ పాలనలో చేసిన దోపిడీ గురించి పూర్తి స్థాయిలో ప్రధాని మోదీతో చంద్రబాబు చర్చించినట్లుగా చెబుతున్నారు. అనంతరం చంద్రబాబు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. వీరి మధ్య 40 నిమిషాల పాటు సమావేశం కాగా రాష్ట్రానికి అభివృద్ధి, సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించాలని కోరారు. అక్కడే ఉన్న ఉక్కు, గనుల శాఖ మంత్రి కుమారస్వామితో చంద్రబాబు సమావేశమయ్యారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో అమరావతికి ప్రత్యేక సహాయంగా రూ.15 వేల కోట్లను ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## మహిళా కమిషన్ ఎదుట
# హాజరవుతా

అల్లికలే కాదు, అవసరమైతే బ్రేక్ డ్యాన్సులు చేసుకున్న మాకు అభ్యంతరం లేదు' అంటూ వ్యాఖ్యానించారు. దీంతో ఆయనకు మహిళ కమిషన్ నోటీసులు జారీ చేసింది. అలాగే రేవంత్‌రెడ్డిపై కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ తర్వాతి రాజకీయ మజిలీ బీజేపీయేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు. బీజేపీలో ఆయన తనబృందంతో చేరడం ఖాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అంటే ఎందుకు భయమో అసలు కారణాన్ని రేవంత్‌రెడ్డి ఈ మధ్యనే తన సన్నిహితుల వద్ద బయటపెట్టుకున్నారని కేటీఆర్ అన్నారు. తాను పుట్టింది బీజేపీలోనేనని..చివరికి బీజేపీలోనే తన రాజకీయం ప్రస్థానం ముగుస్తుందని ప్రధానమంత్రికి, అమిత్‌షాలకు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. తాను కాషాయ జెండాతోనే ఏబీవీపీలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించానని.. అదే జెండా కప్పుకొని చనిపోతానని మోదీతో చెప్పింది.. వాస్తవమా..? కాదా.. ? రేవంత్ చెప్పాలన్నారు. ఈ అంశంలో రేవంత్ ప్రజలకు క్లారిటీ ఇవ్వాల్సిందేనని కేటీఆర్ అన్నారు. ఇకపోతే రాష్ట్రంలో రుణమాఫీ అంతా డొల్ల అని.. గ్రామస్థాయిలో రుణాలు మాఫీ కాని రైతుల వివరాలు సేకరించి కలెక్టర్లకు అందజేస్తామని కెటిఆర్ అన్నారు. కేటీఆర్ శనివారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట ఎమ్మెల్యే అధికారిక నివాసంపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. సీఎం సొంత మీడియా ప్రతినిధులు కమలాసన్‌రెడ్డి లాంటి సీనియర్ అధికారిపై దాడి చేసినంత పని చేశారన్నారు. ఓ వైపు సీఎం అధికారిక మీడియానేమో ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులపై దాడి చేస్తుంది.. మరోవైపు సీఎం, ప్రభుత్వమేమో ప్రభుత్వ ఆస్తులపైనే దాడి చేస్తుందని విమర్శించారు. రరుణమాఫీకి రూ.40వేలకోట్లు కావాలని రేవంత్ చెప్పారు.. రాష్ట్రంలో రుణమాఫీకి 47లక్షల మందికి రుణమాఫీ కావాలని ఎస్ఎల్బీసీ చెప్పింది.. రుణ మాఫీ కోసం రూ.40 వేల కోట్లు అవసరమవుతుందని రేవంత్ రెడ్డి చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. రూ.31వేల కోట్లు అంటూ కేబినెట్ ఆమోదించిందని.. రూ.26వేల కోట్లంటూ బడ్జెట్ ఆమోదించిం దని.. చివరకు రూ.17వేల కోట్లతో రుణమాఫీ అన్నారన్నారు.

# చీకటి జీవోలతో దోచుకున్న ఘనులు

## బిఆర్ఎస్‌పై మండిపడ్డ ఎంపి చామల



**హైదరాబాద్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే రుణమాఫీ చేశామని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఎందుకు రుణమాఫీ చేయలేదని ప్రశ్నించారు. 2018లో మరోసారి రుణమాఫీ మాట ఇచ్చి మర్చిపోయారని విమర్శించారు. 2023 వరకు రైతులు వారికి గుర్తురాలేదని చెప్పారు. భారాస హయాంలో మీరిచ్చిన రుణమాఫీ వడ్డీలకు కూడా సరిపోలేదు. రాజీనామా చేయాలని హరీశ్‌రావును అడిగితే నాటకాలాడుతున్నారు. తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ప్రజలకు మీరు మంచి చేసి ఉంటే ఎన్నికల్లో భారాసను ఎందుకు ఓడించారు? మీ ప్రభుత్వంలో చీకటి జీవోలిచ్చి ఎంత కొల్లగొట్టారో తెలుసుకునేందుకే మాకు నెల రోజులు పట్టిందని చామల కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం..

# తెలుగు విద్యార్థి మృతి

**హైదరాబాద్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** మేడ్చల్ మల్కాజ్ గిరికి చెందిన ఓ విద్యార్థి అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బుధవారం చనిపోయాడు. తన కుమారుడి మృతదేహాన్ని త్వరగా తీసుకరావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు భారత ఎంబసీ అధికారులను తల్లిదండ్రులు కోరుతున్నారు. మౌలాలీలోని కెపిహెచ్‌బి కాలనీలో కొత్తూరు సత్యనారాయణ నివసిస్తున్నారు. సత్యనారాయణ తన కుమారుడు రంజిత్‌ను ఉన్నత చదువుల కోసం అమెరికాకు పంపాడు. రంజిత తన స్నేహితుడు విజయ్‌తో కలిసి అట్లాంటాలో ఉంటున్నారు. అగస్టు 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో రంజిత్ మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. తన కుమారుడి మృతదేహాన్ని త్వరగా తీసుకురావాలని అట్లాంటాలో ఉన్న భారత ఎంబసీ అధికారులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రంజిత్ కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. తమ కుమారుడి మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు సహాయ సహకారాలు అందించాలని స్థానిక ప్రజాప్రతినిధులకు కొత్తూరు సత్యనారాయణ కన్నీంటితో వేడుకుంటున్నాడు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర యంత్రాంగాలు స్పందించి మృతదేహాన్ని త్వరగా తీసుకరావాలని స్థానికులు, బంధువులు కోరుతున్నారు.

# బోర్డు తిప్పేసిన మరో సాఫ్ట్‌వేర్ కంపెనీ

## కోట్లు వసూలు చేసి ఆఫీస్కు తాళం

**హైదరాబాద్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** మాదాపూర్‌లో మరో సాఫ్ట్‌వేర్ కంపెనీ బోర్డు తిప్పేసింది. అయ్యప్ప సొసైటీలో ఫ్రైడే అప్ కన్సల్టెన్సీ కంపెనీ దాదాపు 200 మంది నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసింది. ఒక్కొక్కరి నుంచి రూ.1.50లక్షల చొప్పున వసూలు చేసి.. శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించింది. శిక్షణ అనంతరం ప్లేస్‌మెంట్ ఇప్పించినట్టు నమ్మించి జీతాలు ఇవ్వకుండా మోసం చేసింది. కార్యాలయానికి ఉన్న పళంగా తాళం వేయడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు శనివారం మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కంపెనీకి బెంగళూరు, విజయవాడలో కేంద్రాలు ఉన్నట్టు సమాచారం. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మాదాపూర్ పోలీసులు తెలిపారు.

# తుంగభద్ర 19వ గేటు బిగింపు పూర్తి

## యుద్ధప్రాతిపదికన పూర్తిచేసిన నిపుణులు

## బృందాన్ని అభినందించిన మంత్రి నిమ్మల



కర్నూలు,ఆగస్ట్17(ఆర్ఎన్ఎ): తుంగభద్ర డ్యామ్ దగ్గర 19వ తాత్కాలిక గేటు బిగింపు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రెండు, మూడవ ఎలిమెంట్‌లు ఇంజనీర్లు అమర్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... తుంగభద్ర డ్యామ్ కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో స్టాప్ లాగ్ 60లీ4 మొదటి బిట్‌ను విజయవంతంగా ఏర్పాటు చేసిన నిపుణుల శ్రమ ఫలించిందన్నారు. చరిత్రలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో స్టాప్ లాగ్ గేటును ఏర్పాటు చేసిన ప్రక్రియ ఇది మొదటిసారన్నారు. గల్లంతైన 19వ గేటు స్థానంలో స్టాప్ లాగ్ ఏర్పాటు పనులు పూర్తయ్యాయి. పనులు చేపట్టిన 24 గంటలలోపే 5 బ్లాక్‌ల్లో స్టాప్ లాగ్ ఎలిమెంట్లను అధికారులు విజయవంతంగా అమర్చారు. 4 అడుగుల ఎత్తు, 60 అడుగుల వెడల్పుతో స్టాప్ లాగ్ ఎలిమెంట్లను అమర్చి వృథాగా పోతున్న నీటిని పూర్తిగా అడ్డుకున్నారు. తుంగభద్ర బోర్డు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ అధికారులు ఉమ్మడి కృషి ఫలితంగా డ్యామ్‌లోని నీటిని వృథాగా వెళ్లకుండా అడ్డుకున్నారు. డ్యాంల గేట్లు తయారీలో నైపుణ్యం ఉన్న సాగునీటి నిపుణులు కన్నయ్య నాయుడు ఈ బృందానికి నాయకత్వం వహించారు.

# యథావిధిగా విద్యుత్ బిల్లులు చెల్లింపు

## డిజిటల్ పేమెంట్స్‌కు మళ్లీ అనుమతి

**హైదరాబాద్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో విద్యుత్ వినియోగదారులకు కష్టాలు తప్పాయి.రెండు నెలలుగా పడుతున్న సమస్యకు పరిష్కారం లభించింది. చేసిన తప్పును తెలుసుకున్న డిస్కంలు దారిలోకి వచ్చాయి. ఎప్పటి మాదిరిగానే డిజిటల్ పేమెంట్స్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా చెల్లించవచ్చని సెలవిచ్చాయి. డిజిటల్ పేమెంట్ యాప్స్ వచ్చిన తర్వాత కరెంటు బిల్లులు చెల్లించడం చాలా సులభమైపోయింది. అంతకు ముందు ఈ బిల్లు చెల్లించేందుకు పెద్ద యుద్ధాలే జరిగేవి. అయితే ఈ మధ్య కాలంలో డిస్కంలు తీసుకున్న నిర్ణయం చాలా వివాదాస్పదమైంది. డిజిటల్ పేమెంట్ యాప్స్ ద్వారా బిల్లులు చెల్లించడానికి వీల్లేదని చెప్పడంతో చాలామంది కన్ఫ్యూజ్ అయ్యారు. ఇబ్బంది పడ్డారు. రెండు నెలల క్రితం కరెంటు బిల్లులు డిజిటల్ పేమెంట్ యాప్స్ ద్వారా కాకుండా నేరుగా గానీ లేదా అధికారిక వెబ్‌సైట్స్ ద్వారా అయినా చెల్లించాలని కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇది చాలా మందిని ఆశ్చర్యపరిచింది. అయితే కొందరు ఇప్పటికీ కొత్త విధానానికి టర్న్ అవ్వలేదు. మరికొందరు నేరుగా వెళ్లి చెల్లిస్తున్నారు. ఇంకొందరు డిస్కమ్‌లు సూచించిన వెబ్‌సైట్, యాప్ ద్వారా చెల్లిస్తున్నారు. దీని వల్ల కరెంటుబిల్లు చెల్లింపులపై తీవ్ర ప్రభావం చూపించింది. చాలా వరకు బకాయిలు పేరుకుపోయాయి. డిస్కంలు సూచించిన యాప్స్, వెబ్‌సైట్ సరిగా పనిచేయడం లేదన్న ఫిర్యాదులు ఎక్కువ అయ్యాయి. ఇలా అన్ని విధాలుగా ఇబ్బంది ఎదురుకావడంతో డిస్కంలు పునరాలోచించుకున్నాయి. వినియోగదారులు అలవాటు పడిన విధానంలో కాకుండా మార్పులు చేసి తప్పు చేశామని భావించి నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాయి. పరిస్థితిలో మార్పు తీసుకొచ్చేందుకు పాత విధానంలోనే కరెంటు బిల్లులు చెల్లించుకోవచ్చని సెలవిచ్చాయి. ఫోన్‌పే, గూగుల్‌పే, అమెజాన్ పే, పేటీఎం ఇలా వివిధ డిజిటల్ పేమెంట్స్ ద్వారా బిల్లులు చెల్లించ వచ్చని పేర్కొన్నాయి. చేసిన తప్పు గ్రహించిన ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవడంతో అటు వినియోగదారులు కూడా హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. విషయాన్ని అందరికీ తెలిసేలా విద్యుత్ శాఖాధికారులు చర్యలు తీసుకున్నారు. అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటనలు పెట్టారు. సోషల్ మీడియాలో కూడా పోస్టులు పెట్టారు.

# మట్టి వినాయకులనే పూజించండి

## పర్యావరణ పరిరక్షణకు పాటుడపదాం

## అధికారులతో చవితి నిమజ్జనం, ఏర్పాట్లపై సమీక్ష

## లోటుపాట్లు లేకుండా నిర్వహిస్తామని పొన్నం హామీ



**హైదరాబాద్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** వినాయక చవితి ఏర్పాట్లపై తెలంగాణ ప్రభుత్వం దృష్టిసారించింది. వినాయక చవితి, వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై వివిధ విభాగాల అధినేతలతో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. వినాయక చవితి, నిమజ్జనం ఏర్పాట్ల గురించి చర్చించామని మీడియాకు వివరించారు. వినాయక చవితి సందర్భంగా గతంలో లోపాలు జరిగాయని, ఆ లోటుపాట్లు లేకుండా ఈ సారి నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బోనాల పండగను ఘనంగా నిర్వహించామని.. అదేవిధంగా వినాయక చవితి పండగ, నిమజ్జనం జరిపిస్తామని వివరించారు. వినాయక చవితి, నిమజ్జనానికి సంబంధించి ప్రజా ప్రతినిధులు, గణెళిష్ ఉత్సవ సమితి ప్రతినిధులతో వారం రోజుల్లో సమావేశం అవుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. వినాయక చవితి అంటే గుర్తొచ్చేది ముంబై అని వివరించారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు పేరు ఉందన్నారు. హైదరాబాద్ నగర ఇమేజ్ పెంచేలా వినాయక చవితి, నిమజ్జనం జరిగేలా చూస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. వినాయక చవితిలో ప్రజలందరూ భాగస్వామ్యులు అయ్యేలా చేస్తామని వెల్లడించారు. అందరిని కలుపుకొని పండుగను ఘనంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎక్కడా ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు జారీ చేశారు. మండపాలు ఏర్పాటు చేసుకునే వారంతా పోలీసులకు వివరాలు అందచేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు మట్టి విగ్రహాలు పెట్టాలని మండపాల నిర్వాహకులకు మంత్రి సూచనలు చేశారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నుంచి మట్టి విగ్రహాల పంపిణీపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ, పోలీస్, వాటర్ వర్క్స్, రెవెన్యూ, ఆర్ అండ్ బి తో పాటు ఇతర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. భాగ్యనగర్ గణెళిష్ ఉత్సవ సమితి, ఖైరతాబాద్ గణెళిష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం హుస్సేన్ సాగర్‌లో జరుగుతోంది. ఖైరతాబాద్ మహా గణపతి సహా ఇతర వినాయకుల నిమజ్జనం ఇక్కడే చేస్తుంటారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో భారీ గణనాథులను రూపొందిస్తారు. ఇప్పటికే సాగర్ కలుషితం అయ్యింది. వినాయక నిమజ్జనం నేపథ్యంలో మరింత కలుషితం అవుతోందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టులో పిటిషన్ కూడా వేశారు. సాగర్‌లో నిమజ్జనానికి గతంలో కోర్టు అనుమతించలేదు. ఇప్పటికిప్పుడు నిమజ్జనానికి ఏర్పాట్లు చేయడం కష్టం అవుతోందని చెప్పడంతో గత ఏడాది అవకాశం కల్పించారు. వినాయక నిమజ్జనంపై ఈ సారి హైకోర్టు ధర్మాసనం ఏ విధంగా స్పందించనుందో చూడాలి. నిమజ్జనానికి సంబంధించి హైకోర్టు ఆదేశాల ప్రకారం ముందుకెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మరికొద్దిరోజుల్లో వినాయక చవితి రాబోతోంది. గణెళిషుడి పండగంటే అందరికీ ఎక్కడలేని ఉత్సాహం వస్తుంది. చిన్న వినాయకుడి విగ్రహాల నుంచి భారీ వినాయక విగ్రహాలతో కూడిన మండపాలను వాడ వాడలా ఏర్పాటు చేస్తుంటారు యువత. గణపతి బప్పా మోరియా అంటూ చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఎంతో ఉత్సవాంగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేస్తుంటారు. ఈ క్రమంలో గణెళిష్ ఉత్సవాలు రాబోతున్న తరుణంలో శనివారం నాడు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో (అనీపపజీనిట అనీనిబిసనీ అ.నిబి.స,) ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

# కాళేశ్వరంపై మొదలైన విచారణ

## కమిషన్ ముదు హాజరైన వి. ప్రకాశ్

## ఎలాంటి అక్రమాలు లేవని వివరణ



**హైదరాబాద్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** కాళేశ్వరం లిఫ్టుల్లో అవినీతి, అక్రమాలు, నాణ్యతా లోపాలపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణ వేగవంతం చేసింది. దీని కోసం కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ శుక్రవారం సాయంత్రమే హైదరాబాద్‌కు చేరుకున్నారు. విచారణ ఆలస్యం కాకూడదని ఆయన రెండు వారాలపాటు నగరంలోనే మకాం వేయనున్నారు. విచారణలో భాగంగా పలువురు అధికారులు, ఇంజినీర్లు, ప్రైవేటు వ్యక్తులకు కమిషన్ ఇప్పటికే సమన్లు జారీ చేసింది. జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వి.ప్రకాశ్ విచారణలో భాగంగా హైదరాబాద్ బీఆర్‌కే భవన్‌లోని కమిషన్ ఎదుట హాజరయ్యారు. కమిషన్ ఎదుట హాజరై పలు అంశాలపై వివరణ ఇచ్చారు. కమిషన్ విచారణ అనంతరం బయటకు వచ్చిన జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వి.ప్రకాశ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ..'కమిషన్ అడిగిన ప్రశ్నలు అన్నింటికీ సమాధానం ఇచ్చాను. తెలంగాణ భవిషత్ కోసమే అన్ని ప్రాజెక్టులను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రీ-డిజైన్ చేశారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ కట్టాలని కేసీఆర్ మదిలో ఉండేది. కానీ మహారాష్ట్ర ఆ ప్రతిపాదనలకు ఒప్పుకో లేదు. స్టోరేజీ లేకపోవడం వల్ల తుమ్మిడిహట్టి నిర్మాణం ఆలోచన ముందుకు వెళ్లలేదు. సీడబ్ల్యూసీ చెప్పినట్లు 164టీఎంసీల్లో 64టీఎంసీలు తెలంగాణవి కాదనే విషయం రిపోర్టుల్లోనే ఉంది. వార్ధా నది బ్యారేజీ రూ.2,500కోట్లతో నిర్మాణం అవుతుంది.. తుమ్మిడిహట్టికి రూ.7,500ఖర్చు అవుతుందని కేసీఆర్ హయాంలో అంచనా వేశాం. 'వి' ఆకారంలో బ్యారేజీ కట్టడం సాధ్యం కాదు కాబట్టే కట్టలేదు. తుమ్మిడిహట్టి వద్ద 54టీఎంసీల నీటి లభ్యతే ఉంటుందని అన్ని ఆధారాలు చూపించాను. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణ, గోదావరి బేసిన్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 17లక్షల ఎకరాలకు నీళ్లు అందించాం. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎలాంటి అవినీతి జరగలేదు. నేను కమిషన్ ముందు చెప్పిన వాటిని అఫిడవిట్ రూపంలో ఇవ్వాలని అన్నారు. ఈనెల 26న సాక్ష్యాలతో సహా మళ్లీ కమిషన్ ఎదుట హాజరవుతా' అని చెప్పారు.

# హైదరాబాద్ చేరుకున్న సిఎం రేవంత్

## సిఎంను నివాసంలో కలిసిన హడ్కో ఛైర్మన్



**హైదరాబాద్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** ఇటీవల ఖమ్మం పర్యటన తర్వాత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. కాగా శనివారం ఢిల్లీ పర్యటనను ముగించుకుని ఆయన హైదరాబాద్‌కు చేరుకున్నారు. వచ్చి రాగానే తన నివాసంలో పలువురు ఉన్నతాధికారులతో సీఎం సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటుగా మంత్రివర్గ విస్తరణ, పీసీసీతో పాటు వివిధ కార్పొరేషన్‌లపై సీఎం సమీక్ష చేయనున్నారు. ఇందుకోసం రేవంత్ అధ్యక్షతన ఆదివారం ఐటీసీ కోహినూర్‌లో సమావేశం ఏర్పాటు చేయనున్నారు. అలాగే ప్రభుత్వ పాలనపై ఈనెల 19 నుంచి వరుస సమీక్షలు నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన నుంచి వచ్చి రాగానే ఢిల్లీ పర్యటన చేయడం.. టీపీసీసీ చీఫ్, మంత్రి వర్గ విస్తరణ అంశాలు చర్చించడానికి అని జోరుగా వార్తలు వస్తున్నాయి. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హడ్కో ఛైర్మన్ సంజయ్ కులక్షేత్ర, ఇతర ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## 19 సంస్థలతో రూ.31,500 కోట్ల

# విలువైన ఒప్పందాలు

## విదేశీ పర్యటనపై మంత్రి శ్రీధర్ బాబు వివరణ

**హైదరాబాద్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు 19 సంస్థలతో రూ.31,500 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పెట్టుబడుల ద్వారా 30,750 ఉద్యోగాలు వచ్చే అవకాశముందన్నారు. 'దక్షిణ కొరియాలో దాదాపు 12 సంస్థలతో చర్చలు జరిపాం. ఏఐ, ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులపై చర్చించాం. మూసీ పునరుజ్జీవం కోసం కొన్ని అధ్యయనాలు చేశాం. మూసీ సుందరీకరణపై ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడితో చర్చించాం. రాష్ట్రంలో బయోడిజైర్ సిటీని ఏర్పాటు చేయాలని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీని కోరాం' అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# రుణమాఫీపై విపక్షాల రాజకీయం

## అందరికీ న్యాయం చేస్తామన్న మంత్రి తుమ్మల

నల్గొండ,ఆగస్ట్17(ఆర్ఎన్ఎ): రూ.2 లక్షల లోపు రుణమాఫీపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. చాలా మంది లబ్దిదారులకు రుణమాఫీ అందలేదని విపక్షనేతలు విమర్శిస్తుండగా.. అర్హులందరికీ న్యాయం చేస్తామని సర్కార్ భరోసా ఇస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేశామని, రూ.2 లక్షలకు పైబడిన వారికి సైతం రుణమాఫీ చేస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఇంకా ఏమైనా సాంకేతిక సమస్యలుంటే బ్యాంకు, వ్యవసాయశాఖ కార్యాలయాల వద్ద నియమించిన నోడల్ అధికారులను సంప్రదించాలని సూచించారు. నల్గొండలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు 22,37,848 మంది రుణ ఖాతాల్లో నిధులు జమ చేసినట్లు చెప్పారు. ' రుణమాఫీకి మొత్తం రూ.17,933.19 కోట్ల నిధులు విడుదల చేశాం. ఏదైనా కారణంతో రుణమాఫీ జరగకపోతే వివరాలు సేకరిస్తాం. వివరాలు పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు చెప్పాం. రైతుల సంక్షేమానికి ఇప్పటికే రూ.26,140.13 కోట్లు ఖర్చు చేశాం. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన బకాయిలన్నీ చెల్లించాం.

# బస్సు కిందకు దూసుకెళ్లిన స్కూల్ ఆటో

## విద్యార్థి మృతి...డ్రైవర్ పరిస్థితి విషమం

**హైదరాబాద్, ఆగస్ట్17 (క్విక్ టుడే న్యూస్):** హైదరాబాద్‌లోని హబ్సిగూడలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూల్ పిల్లల ఆటో ఆర్టీసీ బస్సు కిందికి దూసుకెళ్లడంతో పదో తరగతి విద్యార్థిని మృతిచెందగా, ఆటో డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉన్నది. శనివారం ఉదయం హబ్సిగూడ మెట్రో స్టేషన్ వద్ద స్కూల్ ఆటోను ఓ ట్రక్కు ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన ఆటో.. ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సు కిందికి దూసుకెళ్లింది. ఆటోలో ఉన్న సాత్విక అనే విద్యార్థిని, డ్రైవర్ ఎల్లయ్య తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. క్రేన్ సహాయంతో ఆటోను వెలికితీశారు. క్షతగాత్రులను నాచారంలోని ఓ ప్రవైవేటు దవాఖానకు తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో సాత్విక మరణించింది. ఆటో డ్రైవర్ ఎల్లయ్య పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించామన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

# వైకాపాకు ఆళ్ల నాని రాజీనామా

పార్టీ పదవులకు, ఇప్పుడు పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అప్పుడు, ఇప్పుడూ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాదు.. ఏలూరులో వైసీపీ కార్యాలయాన్ని కూల్చివేసినట్లు నాని తెలిపారు. కార్యాలయ స్థలం లీజు ముగిసిందని.. దాంతో స్థలాన్ని యజమానికి అప్పగించామన్నారు. స్థల యజమాని అనుమతితోనే కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించామని చెప్పారు. ఆ తరువాతే పార్టీ కార్యాలయం కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లను కూల్చివేశామని ఆళ్ల నాని చెప్పుకొచ్చారు.

# టీటీడీలో అగ్నిప్రమాదం

నిర్ధరించారు. అగ్ని ప్రమాదంపై ఉద్యోగి నాగార్జున అధికారులకు సమాచారమిచ్చారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకునేలోపే మంటలు అదుపులోకి వచ్చాయి. అసిస్టెంట్ ఇంజినీర్ భాస్కర్ ఫిర్యాదు మేరకు అలిపిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదవశాత్తూ జరిగిందా? కుట్రకోణం ఏమైనా ఉందా? అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.




# మాస్ హీరోగా కనిపించడమే ఇష్టం: నాని

పక్కింటి కుర్రాడిలా కనిపించే నాని అష్టా చమ్మా చిత్రంతో హీరోగా పరిచయమయ్యాడు. ఆ తరువాత, ఈగ చిత్రంతో ఏకంగా దర్శకధీరుడు రాజమౌళి చిత్రంలో నటించే ఛాన్స్‌ను కొట్టేశాడు. ఆ తరువాత నానికి వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు. ఎవడే సుబ్రమణ్యం, భీమిలి కబడ్డి జట్టు, అలా మొదలైంది, పిల్లా జమిందార్, భలే భలే మగాడివోయ్,జెర్సీ, నేనులోకల్, ఎమ్‌సీఏ, నిన్నుకోరి, శ్యామ్ సింగరాయ్, దసరా వంటి విజయాలను తన ఖాతాలో వేసుకున్నాడు.ఆయన ప్రస్తుతం వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో సరిపోదా శనివారం చిత్రంలో నటిస్తున్నాడు.. ఈ నెలలోనే ఆ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే నేచురల్‌స్టార్‌గా పక్కింటి కుర్రాడిగా కనిపించే నానికి లవ్‌స్టోరీస్, ఫ్యామిలీఎంటర్‌టైనర్ చిత్రాలే ఇప్పటి వరకు హిట్స్‌ను తీసుకొచ్చాయి. అయితే నానికి మాత్రం తను మాస్ హీరోగా మాస్ ఎంటర్‌టైనర్ సినిమాలు చేయాలని కోరిక. అందుకే ఆ తరహా సినిమాలు వీ, దసరా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలను చేసి తన కోరిక తీర్చుకున్నాడు. అయితే ఆ చిత్రాలు నానికి అంతగా సంతృప్తి నివ్వలేదు. అందుకే సరిపోదా శనివారం తరువాత వరుసగా మూడు మాస్ సినిమాల్లో నాని కనిపించబోతున్నాడు. ప్రస్తుతం హిట్ 2 చిత్రంలో అర్జున్ సర్కార్‌గా కనిపిస్తున్న నాని త్వరలో మరో రెండు చిత్రాల్లో మాస్ అవతార్‌లో కనిపించబోతున్నాడు. దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న నాని ఆ తరువాత సుజిత్ దర్శకత్వంలో ఓ సినిమా చేయడానికి అంగీకరించాడు. ప్రస్తుతం సుజిత్ పవన్‌కళ్యాన్‌తో ఓజీ అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా తరువాత నానితో చేయబోయే సినిమా వుంటుంది. అయితే ఈ చిత్రంలో నాని ఫెరోషియాస్, యాంగ్రిమెన్‌గా ఫుల్ మాస్ హీరోగా కనిపించబోతున్నాడట. ఈ విషయాన్ని నానినే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలియజేశాడు. అంతేకాదు తనను ఇలా ఓ మాస్ హీరోగా చూడాలన్న తన అభిమానుల కోరిక కూడా ఈ సినిమాతో తీరబోతుందని అంటున్నాడు నాని.

### థియేటర్లకు రాకుండా
# చేస్తున్నాం : దిల్‌రాజు



ప్రేక్షకులు థియేటర్స్‌కు రాకుండా మేమే చెడగొట్టామని ప్రముఖ నిర్మాత దిల్‌రాజు అన్నారు. నాలుగు వారాలకే సినిమాను ఓటీటీలోకి తీసుకురావడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని వ్యాఖ్యానించారు. ఎప్పటి కప్పుడు పరిశ్రమలోని పరిస్థితులను అంచనా వేస్తూ, అందుకు తగినట్లు సినిమాలు నిర్మించే వారిలో దిల్‌రాజు ఒకరు. తాజాగా ఓటీటీలపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్‌టాపిక్ అయ్యాయి. 'రేవు' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడారు. కొత్తవాళ్లతో సినిమాలు తీసే ప్రక్రియ ఇండస్ట్రీలో ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. కానీ, 99శాతం ఫెయిల్ అవుతాయి. ఒకశాతం మాత్రమే సక్సెస్ రేట్. కెరీర్ తొలినాళ్లలో నేను సినిమాలు తీసేటప్పుడు నా సినిమాకు ఆడియన్స్ ఎలా వస్తారు? ఇంకా ఏమేం యాడ్ చేయాలి? అనుకుంటూ తీసేవాడిని. సినిమా తీయడం ఈ రోజుల్లో గొప్ప కాదు. ప్రేక్షకుడు థియేటర్‌కు వచ్చి ఆ మూవీని చూడటమే బిగ్ ఛాలెంజ్. మేము తీసిన 'బలగం', 'కమిటీ కుర్రోళ్ళు' నెమ్మదిగా మౌత్ టాక్ ద్వారా ప్రేక్షకులకు చేరాయి. అదే సమయంలో సినిమా బాగుందని రివ్యూలు ఇవ్వడం కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. అసలు ప్రేక్షకులను చెడగొట్టింది మేమేలెండీ.. 'మీరు ఇంట్లో కూర్చోండి. నాలుగు వారాల్లో ఓటీటీకి తెస్తాం' అని థియేటర్‌కు రాకుండా చేసుకున్నాం. ఈ సినిమా (రేవు) చూసి నేను కూడా రివ్యూ ఇస్తా (నవ్వులు). మంచి సినిమా.. అదీ చిన్న మూవీ అయితే, ఇండస్ట్రీలోని ప్రతి ఒక్కరూ సహకారం అందించాలి' అని దిల్‌రాజు అన్నారు. ప్రస్తుతం దిల్‌రాజు వ్యాఖ్యలపై అటు ఇండస్ట్రీతో పాటు, ఇటు సామాజిక మాధ్యమాల వేదికగానూ చర్చ జరుగుతోంది. కరోనా తర్వాత వందల చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సందడి చేశాయి. థియేట్రికల్ రన్ బాగున్న సినిమాలు కూడా ముందుగానే స్ట్రీమింగ్‌కు వచ్చేశాయి. సినిమా విడుదలకు ముందే ఓటీటీ సంస్థలతో చిత్ర బృందాలు చేసుకున్న ఒప్పందాల కారణంగా రాక తప్పని పరిస్థితి. 'సలార్', 'టిల్లు స్క్వేర్', 'ది ఫ్యామిలీ స్టార్' వంటి చిత్రాలన్నీ జయాపజయాలతో సంబంధం లేకుండా త్వరగా ఓటీటీ బాటపట్టాయి. ఈ ఏడాది 'హనుమాన్', 'కల్కి 2898 ఏడీ'లు మాత్రం ఓటీటీలోకి వచ్చేందుకు కనీసం 50 రోజులు ఆగాయి. మరోవైపు ప్రేక్షకుడు థియేటర్‌కు వచ్చి సినిమా చూసే పరిస్థితులు నానాటికీ తగ్గిపోతున్నాయి. ఇందుకు చాలా కారణాలు ఉన్నాయి. టికెట్ ధరలు, పార్కింగ్ వసూళ్లు, తినుబండారాల ధరలు వెరసి నలుగురున్న కుటుంబ సినిమా చూడాలంటే తక్కువలో తక్కువ రూ.2వేలు ఖర్చు చేయాల్సిందే. వీటిని నియంత్రిస్తే, ప్రేక్షకుడు కచ్చితంగా థియేటర్‌కు వస్తాడన్నది సామాన్యుడి మాట. కనీసం 50రోజులు పూర్తయిన తర్వాతే ఓటీటీలో వచ్చేలా ఒప్పందం చేసకుంటున్నాయి. తాజాగా తమిళ చిత్ర నిర్మాతల మండలి కూడా కీలక నిర్ణయం తీసుకుంది. అగ్ర కథానాయకులకు సంబంధించిన ఏ సినిమా అయినా విడుదలైన తేదీ నుంచి 8 వారాల తర్వాతే ఓటీటీలో విడుదల చేయాలని నిర్ణయించింది. మలయాళంలోనూ ఇలాంటి చర్యలకు శ్రీకారం చుట్టారు.

### ప్రభాస్‌తో హను
# రాఘవపూడి మూవీ
### పూజా కార్యక్రమాలతో ప్రారంభం

వరుస విజయాలతో జోష్ మీదున్న ప్రభాస్ తర్వాత సినిమాను ప్రారంభించారు. హను రాఘవపూడి దర్శకత్వంలో ఆయన హీరోగా రానున్న సినిమా మొదలైంది. నేడు పూజా కార్యక్రమాలతో దీన్ని ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ ఓ పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను ప్రకటించనున్నారు. పూర్తిస్థాయి పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఇది రానుంది. ఇప్పటికే విశాల్ చంద్రశేఖర్ ఈ చిత్రం కోసం మూడు పాటలు కూడా కంపోజ్ చేసినట్లు హను రాఘవపూడి ఓ సందర్భంలో తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది తెరకెక్కనుంది. తాజాగా దీనికి సంబంధించిన టైటిల్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక ఈ చిత్రంలో హీరోయిన్‌గా మృణాల్‌ను తీసుకుంటున్నట్లు వచ్చిన రూమర్స్‌ను ఆమె ఇటీవలే ఖండించారు. 'మీ ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నందుకు క్షమించండి. నేను ఈ ప్రాజెక్ట్‌లో లేను' అని పేర్కొన్నారు. దీంతో రూమర్‌కు చెక్ పడింది. మరి ఇందులో ప్రభాస్ సరసన ఎవరు కనిపిస్తారో అని ఆయన అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.



# మెల్‌బోర్న్ ఫిలిం ఫెస్టివల్‌కు రామ్‌చరణ్
### 14 ఏళ్ల తరవాత రావడం ఆనందంగా ఉందని వ్యాఖ్య

ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ వేదికగా జరుగుతోన్న 'ది ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'కు గౌరవ అతిథిగా రామ్‌చరణ్ హాజరయ్యారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చేసిన సేవలకుగాను 'ఆర్ట్ అండ్ కల్చర్ బ్రాండ్ అంబాసిడర్'గా అంతర్జాతీయ వేదికపై అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ఆరెంజ్' రోజులను గుర్తుచేసుకున్నారు. 14 ఏళ్ల క్రితం 'ఆరెంజ్' సినిమా కోసం ఆస్ట్రేలియాలోని ఈ ప్రదేశానికి వచ్చాను. అది నా మూడో చిత్రం. 30 రోజులు చిత్రీకరణ ఇక్కడే జరిగింది. షూటింగ్ పూర్తయి భారత్‌కు వెళ్లే సమయంలో భావోద్వేగానికి గురయ్యాను. ఇక్కడి ప్రజల ప్రేమను, ఆ రోజులను ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటి కంటే ఇప్పుడు ఎక్కువ మంది ఇండియన్స్ ఇక్కడ కనిపిస్తున్నారు. నా హోం టౌన్‌కు వచ్చినట్లు అనిపిస్తోంది. మీ అందరినీ చూస్తుంటే ఆనందంగా ఉంది. భారతీయ చిత్రపరిశ్రమ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం సంతోషంగా ఉంది. మీ అందరి వల్లే ఇది సాధ్యమైంది. ఈ ఈవెంట్ ఎప్పటికీ ప్రత్యేకమే' అని చెప్పారు. ఆస్ట్రేలియాలో మన జాతీయ జెండాను ఎగురవేసిన రామ్ చరణ్.. అక్కడ అభిమానులతో కలిసి ఫొటోలు దిగారు. వాళ్లతో కలిసి సరదాగా సమయాన్ని గడిపారు. ప్రస్తుతం ఈ హీరో 'గేమ్ ఛేంజర్' తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో ఇది రానుంది. డిసెంబర్‌లో ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.





# 22 నుంచి ఓటిటిలోకి కల్కి

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించి అధికారికంగా ఓ ప్రకటన వెలువడింది. ఆగస్టు 22 నుంచి దీని హిందీ వెర్షన్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానుంది. ఇక ఇదే తేదీ నుంచి తెలుగు, తమిళంతో సహా మిగతా భాషల్లోనూ అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులోకి రానుంది. కథేంటంటే: కురుక్షేత్రం తర్వాత ఆరు వేల ఏళ్లకు మొదలయ్యే కథ ఇది. భూమిపై తొలి నగరంగా పురాణాలు చెబుతున్న కాశీ, అప్పటికి చివరి నగరంగా మిగిలి ఉంటుంది. భూమిపై ఉన్న అన్ని వనరులను పీల్చేసి స్వర్గంలాంటి కాంప్లెక్స్‌ని నిర్మించి పాలిస్తుంటాడు సుప్రీం యాస్కిన్ (కమల్‌హాసన్). కాశీలో బౌంటీ ఫైటర్ అయిన భైరవ (ప్రభాస్) యూనిట్స్‌ని సంపాదించి కాంప్లెక్స్‌కి వెళ్లి అక్కడ స్థిరపడిపోవాలనే ప్రయత్నాల్లో ఉంటాడు. సుప్రీం యాస్కిన్ తలపెట్టిన ప్రాజెక్ట్ కె కోసం, కాంప్లెక్స్ సైన్యం కాశీకి వచ్చి గర్భం దాల్చే అవకాశాలున్న అమ్మాయిల్ని కొనుగోలు చేసుకుని వెళుతూ ఉంటుంది. అలా ఎంతోమంది అమ్మాయిల్ని ప్రాజెక్ట్-కె కోసం గర్భవతుల్ని చేసి, వారి నుంచి సీరమ్ సేకరిస్తూ ప్రయోగాలు చేపడుతుంటారు. తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com